


# మనస్సంతా?

యం. పినాకి

కొడిగుడ్డు దీపం మరింత తగ్గించి, కొడుకును దగ్గరకు తీసుకుని, ఓ చెంగు గుమాన్నానికి అప్పచెప్పి, కళ్లు మూసుకుంది పార్వతి. కొద్దిసేపటి క్రితమే కరెంటుపోయింది. మామూలుగా నైతే చీకట్లో పడుకోగలిగేదే. కాని ఏమిటో, ఈ మధ్య భయం, భయంగా వుంటోంది. ఎటుచూచినా గొడవలు.

పక్కలో పిల్లాడు ఓ పట్టాన పడుకోడు. ఊరికే మూలుగుతుంటాడు. వాళ్ల నాన్న లాగే గుండెల కదుముకుని పడుకోవాలని. కాని వూరుకోడే— ఏడుస్తాడు. అసలే ఒళ్లు వేడిగావుంది. ఏమిస్తే ఎలా? అనుకుంటుంది. రెండుసార్లు తాగిన పాలు కక్కుకున్నాడు. కడుపులో ఏముంటుంది మరి. పొద్దున్న డాక్టరు కోసం వెళ్లక పోయినా బావుండేది. లేదా అంతదూరం వెడితే డిస్పెన్సరీ మూసేస్తుంది. పోనీ, వచ్చేటప్పుడు అక్కడినించే రిక్షాలో వచ్చెయ్యకూడదూ. లేదు. ఇలా జరగాల్సి వుంటే తనెందుకు బస్సెక్కటం మానుతుంది!

ఛీ! అంతా తన మూలంగానే...

పాపం, వెర్రి నాన్న. ఎందుకలా ఏడ్చాడు. బస్సు నిండా జనం కిటకిట లాడుతున్నారు. పిల్లాడైనంతలో జోకొట్టింది, ఊరడించింది. భుజం మార్చింది. ఒళ్లో పడుకోబెట్టి వూపింది. ఐనా వాడు వూరుకోలేదు. సంచీలోంచి పాల సీసా తీసిపట్టింది. వాడు ఏడుపు మానలేదు. తనకేం చెయ్యాలో తోచలేదు. అందరికీ తనో పెద్ద న్యూసెన్సుగా తయారైంది. బస్సులోని జనమంతా తనవైపే చూస్తేరు. ఓ ఆడగొంతు వెనుక సీట్లోంచి.

'పిల్లకు పాలివ్వరాదుటమ్మా!' అంది.

బస్సులో, అంతమందిలో, ఆ పని చెయ్యటం తన కసహ్యం. అది వినిపించుకోనట్టుగా తన పాలసీసా ప్రయత్నంలో మునిగింది.


వాడొక్కక్షణం వూరుకోడే. తనకు బేజారెత్తింది.

రెండు నిమిషాల తర్వాత అదేగొంతు మళ్లీ.

'ఈ బస్తీ ఆడవాళ్లింతే. దేవుడు ఆడవాళ్లకు రొమ్మిచ్చింది పిల్లలకు పాలివ్వటానికి. చూపించుకుంటూ రోడ్లంట తిరగటానికి కాదు' అంది.

ఆ క్షణాన తనకు పిచ్చెక్కినంత పనైంది. ఏదైనా విపరీతం జరిగితే బాగుండుననిపించింది. ఈ బస్సు ఇలాగే ప్రేలిపోతే, లేదా, ఎవరైనా ఆ [illegible] గొంతు నులిమి చంపేస్తే...ఛీ! పీడింకా ఏడుపు ఆపడు. పాడు గొడవ.' గుక్క పట్టి ఒకటే ఏడుస్తున్నాడు. తనకు తలెత్తటానికి సిగ్గుగా వుంది. కాని మరు నిమిషంలో—

బస్సులో గోల. బస్సు ఇక ముందుకు పోదట. తను అప్పటిదాకా గమనించలేదు. ఏడుస్తున్న పిల్లాణ్ణి భుజానేసుకుని బయటకు చూసింది. రద్దీగా వుండే రోడ్డు క్షణాల్లో నిర్మానుష్యమైంది. ఎటు చూసినా పరుగెత్తుతున్న పోలీసులు. ట్రక్కులు. తుపాకులతో పోలీసులు. వాళ్ళ



రైల్వే స్టేషన్ వద్ద: రామాలయంవీధి.

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్


4 బ్యాండ్ ఆల్ వరల్డ్ బాండ్ స్ప్రెడ్ "నేషనల్" ట్రాన్సిస్టర్ ఇప్పుడు నెలకు రు. 5 వంతున చెల్లించి పొందవచ్చును. ప్రతి గ్రామమునకు, పట్టణమునకు పంపవచ్చు. వ్రాయండి

AIR LINKERS (WAPM)
P. B. 719, New Delhi-1.

35 సం॥ అనుభవం
వరి బీజము బుడ్డలు బీజమట్టు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు: రే అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ నయబస్‌డిపో ఎదుట,
హైదరాబాద్-12
ఆఫీస్ ఫోన్: 42870. ఇంటి ఫోన్: 45426.

మీకు ఆనందాన్నిచ్చే పుస్తకాలు
1 తెల్సుకోదగ్గవి:- మీ జీవితసుఖసంతోషాలకు మీరు తెలుసుకోదగ్గ అనేక వందల అద్భుత విషయాలు. రూ. 5-00
2 అద్భుత హాస్యకథలు:- మీరు నవ్వటానికి యితరులను బాగా నవ్వించటానికి కొన్ని వందల నవ్వించే కథలు. రూ. 3-50.
3. చేతిపనులు:- చిన్నపరిశ్రమలకు సర్కారు సంపాదనకు ఎన్నో రకాల సరుకులు, సులభంగా చేసుకొనే విధానాలు రూ. 3-50.
4. మంత్రశక్తి:- మీ కోర్కెలు నెరవేర్చుకోవటానికి వివిధమంత్రాలు వాటి అద్భుత రహస్యాలు సాధనమార్గాలు. రూ 3-50.
5. జీవితరహస్యాలు:- మీ దాంపత్యజీవితాన్ని సంపూర్ణ ఆనందమయం చేసుకోవటానికి అనేక దివ్యకామసూత్రాలు రూ. 3-50
6. యువతి:- స్త్రీలనుగురించి యువతీయువకులు తెలుసుకోదగిన అనేక అద్భుత కుతూహలవిషయాలు రూ. 3-50.
7. సంతానము:- కామసుఖాలు అనుభవించుచు కూడ అవసరం లేనప్పుడు గర్భం రాకుండా 60 సులభమార్గాలు. రూ. 3-50.
శ్రీటి రచన వి. యస్. మూర్తి, యం.ఏ. పోష్టు ఖర్చులు ఉచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు. 2., ఆంధ్రకు వ్రాసి మీకు కావలసినవి వి.పి. పోష్టుద్వారా పంపబడును.


# మనస్తంత్రి

కనుమరుగైన క్షణాన గుంపులు గుంపులుగా పిల్లలు. రోడ్డు కడ్డంగా రాళ్ళు. బస్సు ముందర ఏదో పెద్ద చప్పుడైంది. బస్సులో గోల మరింత ఎక్కువైంది. హమ్మయ్య! ఇక తన విషయం ఎవరూ గమనించటంలేదు. పిల్లవాడి ఏడుపు ఎవరూ వినిపించుకోవటంలేదు. టపటపమంటూ బస్సుమీద రాళ్లవర్షం. జనం వులిక్కిపడ్డారు. ఏంచెయ్యాలేం చెయ్యాలేం చెయ్యాలి? దిగుతున్నారు. అవును. దిగాలి. అందులోనూ రద్దీ. అద్దాలు పగిలిపోతున్నాయి. ఇప్పటిదాకావున్న పోలీసులేరి? ఆ ట్రక్కులు, తుపాకులు, లాఠీలు కావిప్పుడు. బస్సు చుట్టూ జనం. రాళ్ళు. గోల. కొందరు సీట్లకింద నక్కుతున్నారు. ఎంతసేపు.

దిగండి త్వరగా. దిగండి, దిగండి.

దిగేరు. దిగిన జనమంతా ఏరి? ఎక్కడివాళ్ళక్కడే మాయమయ్యారు. బుజాన ఏడ్చే పిల్లవాడితో తనొక్కత్తి. ఎలా? ఎక్కడికి? నడుస్తేనేవుంది. పిల్లలు. అమాయకులు. వాళ్ళేంచేస్తారు, పద— పద.

వెనక్కు తిరిగి చూస్తే—

బస్సుచుట్టూ మంటలు. ఎంత ధైర్యమో! చప్పుడు మళ్ళీ. ఈసారి పోలీసులు. బహుదూరంగా పిల్లలు. పరిగెత్తే పోలీసులు. పరుగు. పరుగు. హోవైపు నించి ట్రక్కు దూసుకొస్తుంటే—పిల్లవాడొక్కడు పక్కసందులోనికి దూరబోయే టప్పుడు పోలీసు కేక. పిల్లవాడికేక. షర్టుమీద నెత్తురు. నినాదాలు. తను నడక. పరుగు కాళ్ళు చమట్లుపట్టేయి. వణుకుతున్నాయి. గుండె అదురుతున్నది. ట్రక్కులో చాలామంది పిల్లలు కనిపిస్తున్నారు. వాళ్ల తలలమీద, షర్టులమీదా నెత్తురు కన్పిస్తున్నది. బస్సు చుట్టూ మంటలు కన్పిస్తున్నాయి. నినాదాలు విన్పిస్తున్నాయి. ఇనపబూట్ల చప్పుడు. టియర్‌గాస్ షెల్స్ చప్పుడు. దుకాణాల షట్టర్లు సడెన్‌గా జారిపడుతున్న చప్పుడు. పోలీసులూ, పిల్లలూ, రాళ్ళూ, తుపాకులూ, నెత్తుర్లూ, అరుపులూ, మంటలూ— ఇన్నింటి మధ్య తను ఏడుస్తున్న వొంటిపిల్లవాడితో.

పరిగెత్తలేక, నడవలేక, కదలలేక హో అరుగుమీద కూలబడింది. ఏమైతే అదైంది. ఎంతదూరమని పరుగెడుతుంది! పిల్లాడింకా ఏడుస్తూనే వున్నాడు. ఎలా? లాభంలేదు...పారిపోవాలి ... రోడ్డుమీద — నిర్మానుష్యంగా వుందికదూ.

రిక్షా కావాలి. త్వరగా యింటికి పోవాలి. రిక్షాలుకూడా కరువైనాయా! ఒక్క రిక్షాకూడా...అదిగో, ఏవ్, రిక్షా.

రూపాయిస్తర సరే, ఈ రోజు నీ యిష్టం. పద. పిల్లాడేడుపు తగ్గించాడు. కాదు, సొమ్మసిల్లి పోయాడు. వెక్కిళ్లుపట్టాయి. ఇంటికిచేరి, తలుపేసుకుని, పిల్లాడికి పాలిస్తుంటే— ఏడుపాగలేదు. ఎందుకో భయంగావుంది.

ఇంత భయపడే తను భర్త వెళ్లిపొమ్మంటే ఎందుకు పోలేదు? క్షణక్షణమూ కీడు శంకిస్తూ, ప్రతిరాత్రీ ప్రాణాలు బిక్కుబిక్కుమనగా, అర్ధరాత్రి ఎక్కడ ఏ చిన్నశబ్దమైనా ఉలిక్కిపడుతూ, రాత్రి భయాలు పగలు జ్ఞాపకం చేసుకుంటూ, లోపలి అనుమానాలను దాచుకుని, పొట్టకోసం భర్తతో పోట్లాడుతూ, వాదిస్తూ, అతణ్ణి ఒప్పించాలని ప్రయత్నిస్తూ...

'నిజమే, పార్వతీ నువ్వు చెప్పిందంతా ఒప్పుకుంటాను. కాని యిలా నిన్ను, నన్ను, బాధిస్తే, అవమానిస్తే, దోచుకుంటే వాళ్లకేం వస్తుంది? సమస్య ఎలా పరిష్కార మవుతుంది?'

'ఇలాంటప్పుడు విషయాలను కొంచెం సానుభూతితో పరిశీలించటం అవసరం.'

'ఎలా? సానుభూతి నాకూవుంది పార్వతీ. నాకు వాళ్ళంటే ద్వేషంలేదు. కాని యింత అర్థరహితంగా ప్రవర్తిస్తే ...ఎవరు తమ శత్రువులో మొదట వాళ్ళు తేల్చుకోవాలి...మొన్న ఫ్రెండ్‌ను ఒకణ్ణి హో సందులో ఎటాక్‌చేసి, తన్ని, వాడిదగ్గరున్న డబ్బూ, వాచీ లాక్కుని, తిట్టి పంపించారు. ఇదివింటే నీకేమనిపిస్తుంది?'

'తన్నులు తిన్నవాడిమీద జాలివేస్తుంది. కొట్టిన వాళ్లమీద కోపమొస్తుంది. కాని మనకు భేదమెక్కడంటే — మీరు

వాళ్లను తీవ్రంగా అసహ్యించుకున్నప్పుడు కూడా. వాళ్లంటే నాకు సానుభూతి.'

'పార్వతీ !'

గాయపడతాడు. తరువాత యింకేం మాట్లాడడు. డిస్పరేట్‌గా తనవద్ద కొస్తాడు.

'పోనీ, అవన్నీ మరచిపోదాం పార్వతీ.' అంటాడు. అలా ఎన్నిసార్లో తమ వాగ్వివాదాలు. కాని ఎన్నడూ మరచిపోరు. ఏదోరకంగా కబుర్లలోని ఈ విషయం దొర్లుతుంది. చివరికి మరోసారి, 'మర్చిపోదాం.' అంటాడు.

పాపం. అమధ్య నోసారి.

'వెళ్లిపో పార్వతీ. ఇక్కడ పరిస్థితులేమీ బావుండటంలేదు. తగ్గింతర్వాత మళ్లీ రావచ్చు.' అన్నాడు.

తను వెళ్లనన్నది.

'ఐనా నా కెందుకండీ భయం—మీకో పిచ్చిగాని.' అంటే.

'ఏమో పార్వతీ, నాకు భయంగా వుంది.' అన్నాడు.

తనకు నిజంగా జాలివేసింది.

'ఊరికే అలా బెదరిపోకండీ— ఎంత మందని వెళ్లిపోతారు? ఎక్కడికని పోతారు? కావాలంటే ఇద్దరం మావూరి కెడదాం పదండి.' అంది,

'నేనా! ఎన్నాళ్లని సెలవుపెట్టను? ఇదొక్కనాటి గొడవా.' అన్నాడు.

'మరింకేం—అందువల్లే నేనూ అదే అంటున్నాను. జరిగేదేదో జరగనివ్వండి.

# మనస్తంత్రి

మనం యిక్కడే వుందాం.' అంటే.

తను నవ్వేడు.

'బొద్దింకలకూ, ఎలుకలకూ భయపడేదానివి, నీకింత ధైర్యం ఎలావచ్చిం' దన్నాడు.

కానీ—

నిజానికి యిదంతా తన ధైర్యమేనా? తెచ్చిపెట్టుకున్న గాంభీర్యం కాదూ!

పిల్లవాణ్ణి మరింత దగ్గరకు తీసుకుంది. అయనకు నైట్‌డ్యూటీ. తనను వెళ్లి పొమ్మంటాడు. కాని తను నైట్ డ్యూటీ మార్పించుకోడు. మరి, తను చాలా ధైర్యవంతు రాలిననిగదూ అయన నమ్మకం!

ఉక్కగావుంది. గాలి వీయటంలేదు. బిగించుకున్న కిటికీలూ, తలుపులూ తెరవాలంటే భయం ... ట్రక్కులోని పిల్లల మొహాలు మళ్లీ కన్పించి నట్టయ్యాయి. వాళ్ల నెత్తురూ, కేకలూ. హాస్పిటల్లో పడకలమీద గాయాలు తగిలిన వాళ్లందరూ వరసగా. జైళ్లలో పోలీసు బెత్తాలకింద శరీరాలు నుసునుగ్గై పోతున్నా ఒక్క పలుకూ పలుకనివాళ్లు...ఎంత ప్రయత్నించినా ఆగకుండా ఏవేవో ఆలోచనలు, రూపాలు. అందరిలోనూ ఓ మనిషి ఆకారం తన కళ్లముందు చాలాసేపు నిలిచింది. ఎవరో —నల్లగా, పొట్టిగా వున్నాడు. నుదుటి మీదా, చేతిమీదా గాయాలు. చెంప గీరుపోయింది. నెత్తురు. ఐనా నవ్వుతున్నాడు. ఎవరో అతణ్ణి హింసిస్తున్నారు. 'నేనుకాదు. వదలండి' అంటున్నాడు. అతనినవ్వు భయంకరంగావుంది. అతడిగొంతు జాలిగా వుంది...నిద్ర విచ్చిపోయింది. ఏదో పీడకల. వూహా, కాని భయంమాత్రం మిగిలింది.


కళ్లు తెరిచింది.

పురుగుపడి దీపం ఆరిపోయినట్టుంది. చీకట్లో ఆ రూపం మరింత స్పష్టమైనట్టుగా తోచింది. అగ్గిపెట్టె ఎక్కడుందో — వెదకాలి. కాని, లేవాలంటేనే భయం. వద్దు. ఇలాగే కళ్లు మూసుకుని పడుకుంటే సరి. ఇంటినిండా పాడు దోమలు. పిల్లవాడు వెల్లకిలా పడుకున్నాడు. వాణ్ణి తనవైపుకు తిప్పుకుని కొంగుకప్పింది. వాడి శరీరం వేడిగా అలాగేవుంది. జ్వరం కాబోలు. పిచ్చినాన్న. తన తప్పుకు, నామోషీకి, వీడికి జ్వరం!

కొడుకు ఏడుస్తుంటే పాలివ్వలేని ఆడది — రేపు ఆయన అడిగితే ఏమని చెప్పాలి? ఆ బిడ్డ మాడాలి. హుష్. ఉక్క భరించలేకుండా వుంది.

సంవత్సరం పోయాక — తాను ఓరాత్రంతా యిలా మనోవ్యథతో గడిపిందని జ్ఞాపకం వస్తే నవ్వుకోదూ! ఆసలప్పుడు ఇవన్నీ జ్ఞాపకం వుంటాయా? చెబితే నమ్ముతారా? కాని ఈ క్షణాన యిది ఎంతనిజం! ఇందులో నష్టపోయిన వాళ్లు, ఇబ్బందులకు గురైన వాళ్లూ ఉత్త పుణ్యానికే దగాపడ్డ వాళ్లనలే ఫీలవరూ! ఎంత యిబ్బంది!

దోమలు కుడుతున్నా, ఉక్కపోస్తున్నా తలుపులు తీసుకోకూడదు. లైట్ వేసుకోలేదు. రాత్రులు — రాత్రులేం— ఒక్కోసారి పగలే—. బయట తిరగలేరు జనం. నాలుగురోజులు ఏమీ జరక్కపోతే అంతా మర్చిపోతారు. కాని మరో బాంబు పేలితే, మరో నలుగురు క్షణాలలో చచ్చిపోతే క్షణంలో మళ్ళీ తీవ్రత—కారణమేదైనాసరే. తను నష్టపోతే మనిషికి బాధ. ఎదటి మనిషి బాధ తనకు వార్త. అప్పుడు ఏ సానుభూ హావ్యాలూ పనిచెయ్యవు. ఆ నష్టాన్ని



బాధ. అన్నింటికన్నా లోతుగా కోస్తాయి. పరిస్థితులకో కొత్త అర్థాన్ని స్ఫురింప చేస్తాయి.

పిల్లవాడి తల హృదయానికి ఫేడిగా అనుకుని వుంది. మనసు అలసిపోయింది. నిద్ర వస్తున్నది. మెత్తగా ఎక్కడికో కదిలిపోతున్నది. జ్ఞాపకాలు — ఆలోచనలు మరింత గజిబిజిగా దూరమవుతున్నాయి. తెరలు తెరలుగా నిద్ర కప్పుకుంటోంది. దూరంగా — అతి దూరంగా ఎక్కడో కుక్క మొరుగుతున్న చప్పుడు. ఎంత సేపో...నిద్ర తెరలకింద...ఏదో చప్పుడు. జ్ఞాపకమో, కలో ... ఎవరో ఎక్కడో నడుస్తున్నారు. మాట్లాడుకుంటున్నారు. గొంతులు — సరిగ్గా వినిపించటం లేదు. గుసగుసలు, పెంకుల చప్పుడు. కుక్కలు అరుస్తూనే వున్నాయి. పోల్చుకోలేని శరీరాలు కన్పించి మాయమవుతున్నాయి. ఒకసారి పెద్దగా చప్పుడు. మరోసారి ఊపిరి బిగపట్టిన నిశ్శబ్దం...పిల్లవాడు వెచ్చగా చేతుల్లో కదిలాడు ... గుండె గుభేల్మంది. నరాలు పట్టు తప్పేయి. చెవులు వినలేకపోయ్యాయి — ఆ గుసగుసలను వెలుగును భరించలేక కళ్ళు మూసుకుంది. కేక వెయ్యాలనుకుంది. కాని కంఠం స్వాధీనంలో లేదు. అరిస్తే మాత్రం ఎవరైనా విన్పించుకుంటారా! ఇంటిమీద — పెంకుల్లోంచి టార్చి వెలుగు.ఏడ్వాలి. పెంకులు తొలగిస్తున్నారు ఆఁ... చప్పుడు భగవాన్ రక్షించు రక్షించు దేముడా కాపాడు. కాపాడు. అయ్యో. ఎలా? నరాలు ఏమిటో —ఎక్కడో చక్కిలి గింత. తన శరీరం విచిత్రంగా కుంచించుకు పోతోంది. భయం. వాళ్లకేం కావాలి? సామాను, పుస్తకాలు, ఓ రేడియో, ట్రంకుపెట్టె. శరీరం మొత్తం వణుకుతోంది. దొంగలు, దోపిడిగాళ్ళు, ఇంకా ఏం కావాలి వాళ్లకు? అక్కడితో వదుల్తారా! చక్కిలిగింత. బాధ. కళ్ళ


## భరింపరాని ఒళ్ళునొప్పి నిమిషాలలో పోయింది!



# అమృతాంజనం ప్రభావంవల్లనే!

ఒళ్లునొప్పులు, జలుబులు, తలనొప్పి, బెణుకులు—వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాధగా ఉన్న చోటుమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణంఇస్తుంది. 75 సంవత్సరాలపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒకసీసా దగ్గిర ఉంచుకోండి. అమృతాంజనం ఆదాచేసే పెద్ద సీసాలలోను, చిన్నడబ్బాలలోనూ కూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. నొప్పులను జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.




అమృతాంజన్ లిమిటెడ్: మదరాసు-4
బొంబాయి - కలకత్తా - న్యూఢిల్లీ - హైదరాబాదు - బెంగళూరు.

AM-5433

తెలియాలి. ఏమిటి బాబూ, ఏం కావాలి మీకు. ఎక్కడో ఆహ్వానం. ఏం చెయ్యగలను? కళ్ళు మూసుకుని పడుకుంటాను పడుకున్నట్టుగా నటిస్తాను. ఉక్క లేదు. దోమలులేవు. అవేవి లేనట్టుగా హాయిగా గాఢనిద్రలో వున్నట్టుగా నటించాలి. పడుకో పడుకో నిద్రపో నటించు.

# మనస్తంత్రి

కళ్ళు గట్టిగా మూసుకుని పడుకుంటే చాలాసేపు మత్తుగా మరచిపోయి— ఆ మత్తులో నిమిషాలు—గంటలు ఎలా గడిచాయో—ఉద్రిక్తమైన ఆ మానసికావస్థలో శరీరం అలసి, సొలసి దూది పింజగా మారిపోగా— ఆశ్చర్యంతో కళ్ళు తెరిస్తే—

ఏదీ? ఎవరూ లేరు. ఎవరూ రాలేదు. ఛీ! ఇంటి కప్పుకేసి చూసింది. తెల్లారుతున్నది. కాకులు అరుస్తున్నాయి. ఎక్కడో ఎవరింట్లోనో కొళాయి చప్పుడు. టైం చూసింది. ఐదుముప్పావు. ఆయన రావాలింక ఎందుకో బాధ. అసంతృప్తి ఏడవాలి గొల్లున ఛీఛీఛీ నిప్పులో దూకి, కత్తులతో వొళ్ళంతా చీల్చుకుని సుఖమనుభవించాలి. ఎంత పాపిష్టమనసు. పిల్లవాడి వొళ్ళు నిమిరింది. నిన్నటి జ్వరమంతా ఏమైందో చల్లగా మామూలుగా వుంది—వాడివొళ్ళు.

తలుపుమీద చప్పుడు. మళ్ళీ ఒక్క ఉదుటున వెళ్ళి తలుపు తీసింది. ఎదుట దృశ్యానికి కళ్ళు బైర్లు కమ్మాయి. ఆయన!

'ఏమిటండీ యిది!'

ఏడ్చేసింది. మోకాళ్ళమీద గాయాలకి చిరిగిన పాంటు ఇంకా...చితికిన కాలివేలు! సైకిల్ ఏదీ?

'ఏమిటండీ!'

'ఊరుకో లోపలికి పద పార్వతీ!'

ఎలా వూరుకోను? సైకిలేదీ?

'ఏం జరిగిందండీ?'

'పోలీసులు'

'కాదు.'

'అవును పార్వతీ, నేనలా వస్తుంటే అక్కడ జనం దేన్నో తగలేస్తున్నారు. అప్పుడే పోలీసులూ వచ్చారక్కడికి. గొడవ మొదలైంది. ఆ గొడవలో నేను సైకిల్ మీదినించి పడ్డాను పోలీసులు అక్కడున్న వాళ్ళందర్నీ కొట్టారు. వాళ్ళతోపాటు నాకూ నాలుగుదెబ్బలు తగిలాయి. సైకిల్ కోసం వెళ్ళి కనుక్కోవాలి.'

నవ్వుతున్నాడు. అదేనవ్వు భయంకరమైన నవ్వు.

'వాచీ?'

'ఊఁ ఆ దొమ్మీలోనే వాచీ కూడా పోయింది.' కాదు అలా జరిగుండదు.

'కాదు'

తన తల పగలగొట్టుకుని చచ్చిపోతే ఆయన తనను చిత్రహింస పెట్టి చంపేస్తే—

'చెబితే ఎందుకు నమ్మవు పార్వతీ; ఇదే సీతొచ్చిన చిక్కు' అంటున్నాడు